కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - విశాఖ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో మోటార్ కార్మికుల పీకకు ఉరి తగిలించే విధంగా ప్రమాదాల నివారణ పేరుతో జీవో నెంబర్ 21 తీసుకువచ్చి వందల్లో ఉన్న ఫైన్ లు వేలల్లో, వేలల్లో ఉన్న ఫైన్ లు లక్షల్లో ఉన్నాయని విశాఖపట్నం జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రహమాన్ అన్నారు. అల్లిపురం సిపిఐ జిల్లా ఆఫీస్ రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజి కరోనా కష్ట కాలంలో ఆటో డ్రైవర్లు రెండు నెలల పాటు ఇంటికే పరిమితమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఆర్థిక సహాయం అందించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. దీనికి తోడు రోజు వారి పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం వల్ల రవాణా ఛార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు భారీ స్థాయిలో పెరిగి ఆటో మోటార్ కార్మికులపై తీవ్ర ఆర్థిక భారాలు పడ్డాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 ను రద్దు చేయాలని, రోజువారీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టీఏ పోలీసులు విధిస్తున్న ఇ చలానా కేసులను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ కాసుబాబు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం మన్మథరావు, సిహెచ్ సాయి అప్పలరాజు, శ్రీను, ఇ.వెంకటి కృష్ణ పాల్గొన్నారు.

ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడపాలి : సీఐటీయూ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడపాలని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో బ్లాస్ట్ ఫర్నిస్(బీఎఫ్) విభాగం వద్ద" నూతన వేతనాలు అమలు చేయాలి", "ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడపాలి", "బిఎఫ్-3 లో ఉత్పత్తి తక్షణమే ప్రారంభించాలి"," 100% వ్యూహాత్మక అమ్మకాన్ని తక్షణం ఆపాలి" అన్న ప్రధాని డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం బిఎఫ్ విభాగాధిపతి భట్టాచార్య గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ ప్లాంట్ మనుగడ పైన, ఉత్పత్తుల పైన, ప్రభుత్వ యాజమాన్యాల నిర్ణయాలపై రాజకీయ కుయుక్తులతో కూడిన ఆదేశాలు వస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. వీటిని ఎదుర్కోవాలంటే రాజకీయ చైతన్యంతో కూడిన కార్మిక వర్గం ఐక్యంగా తిరగ బడాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ రానున్న ఎన్నికల సమయంలో విశాఖ ఉక్కును కాపాడే వారినే మనందరం సమర్థించాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో బిఎఫ్-3 లో ఉత్పత్తి నిలుపుదల చేస్తే అప్పటి గుర్తింపు సంఘం గా ఉన్న సిఐటియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఇది అన్యాయమని దీనిని తక్షణం పునరుద్ధరించాలని లేఖల ద్వారా తెలియజేశామని ఆయన గుర్తు చేశారు. సిఐటియు మిత్రపక్షాలైన డివిఆర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డివి రమణారెడ్డి, సి ఎఫ్ టి యు ఐ అధ్యక్షులు కర్ర ప్రకాశ రావు మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరితో దీనిని 100% వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా గడచిన 700 రోజులుగా ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటిస్తున్నామని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, గంగాధర్, బి అప్పారావు, టివికె రాజు, నీలకంఠం, యు వెంకటేశ్వర్లు, డి కృష్ణమూర్తి, పులారావు విభాగం సిఐటియు, మిత్రపక్షాల నాయకులు డి.శ్రీనివాసరావు, ఎన్ విజయ్ కుమార్, సిహెచ్ సూర్య నారాయణ, ఆర్ వెంకటరావు, జి మహేష్, సిహెచ్ అబ్బాయి, కర్రి వీరాస్వామి, జి.రాజు, కెవి.రమణ, జి వేణుగోపాల్, కె.అప్పారావు, మధు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నేటి నుండి రెండు రోజుల పాటు విశాఖ నగరంలో జరుగుచున్న జి-20 శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశం అయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంగళవారం రాత్రి 7.05ని. విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు విడదల రజిని, బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్ నాథ్, ఆదిమూలపు సురేష్, ఆర్.కె.రోజా ,నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జే.సుభద్ర, వి.ఎం .ఆర్. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, మున్సిపల్ స్పెషల్ సి ఎస్. శ్రీలక్ష్మీ, టూరిజం స్పెషల్ సి ఎస్ రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీసు కమిషనర్ సి. హెచ్ శ్రీకాంత్, శాసన సభ్యులు, గొల్లబాబురావు, కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్, భాగ్యలక్ష్మీ, శెట్టి పాల్గుణ, శాసనమండలి సభ్యులు, వరుదు కళ్యాణి, నాగార్జున విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జి.-20 సమావేశం నిర్వహించే రాడిషన్ బ్లూనకు బయలు దేరారు.

పాఠశాలలకు వంట సామాగ్రి అందజేత

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో మంగళ వారం నక్కపల్లి హెటిరో పరిశ్రమ చైర్మన్ బండి పార్ధ సారధిరెడ్డి ఆదేశాల మేరకు నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు సుమారు 1 లక్ష రూపాయిలు విలువ చేసే వంట సామాగ్రిని అందజేసారు. ఈ మేరకు హెటిరో ప్రతినిధులు సుబ్బారెడ్డి, కుల్లాయి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత ప్రభుత్వ పాఠశాలలకు హెటిరో యాజమాన్యం నిరంతరం సేవలు అంది స్తుందని, ఈ కార్యక్రమంలో నక్కపల్లి బాల, బాలికల పాఠశాలలకు వంట సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెటిరో ప్రతినిధులు శ్రీనివాస్, హెచ్ఎం పుష్పరాంగం, ఉపాధ్యాయులు పద్మావతి పాల్గొన్నారు.

జి-20 వసుధైక కుటుంబం ఒకే భూమి.. ఒకే కుటుంబం .. ఒకే భవిష్యత్తు పుస్తక ఆవిష్కరణ

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విమానాశ్రయంలో మంగళవారం జి-20 వసుధైక కుటుంబం ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు పుస్తకాన్ని రాష్ట్ర మంత్రులు మంత్రి ఆర్.కె. రోజా, ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్ నాథ్ లు ఆవిష్కరించారు. జి-20 మౌలిక సదుపాయాల పనుల గ్రూప్ సమావేశాలు ఈ నెల 28,29,30 తేదీల్లో జరుగనున్న నేపథ్యంలో విమానాశ్రయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్ కె రోజా పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులతో పాటు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాలలను సీజ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ : గత కొన్ని నెలలుగా అనేక మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బోయపాలెం నారాయణ జూనియర్ కళాశాల క్యాంపస్ లో ఆదివారం ఒక అమ్మాయి ఆత్మ హత్య ఘటనకు నిరసనగా ఆ క్యాంపస్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జి.ఫణీంద్ర, ఎన్. నాగభూషణం మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల పేరుతో ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులను తమ శక్తికి మించి చదివిస్తూ ర్యాంకులు రావాలని వేధిస్తూ విద్యార్థుల ప్రాణాలను పణం పెట్టి విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్కడున్న సిబ్బంది ఏ మాత్రం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా అధికారులలో కనీస స్పందన లేదని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు, కలెక్టర్ ఈ ఆత్మహత్య ఘటన పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇకపైన ఇటువంటి ఆత్మహత్యలు జరగకుండా నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రవీణ్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులకు ప్లాట్లు ఇప్పించాలి

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని నరసాపురం గ్రామంలో ల్యాండ్ పోలింగ్‌లో భూములు కోల్పోయిన రైతులకు రావలసిన ప్లాట్లను జడ్పిటిసి సుంకర గిరిబాబు తన అనుచరులు కు కుటుంబ సభ్యులకు కేటాయించిన ప్లాట్లను తక్షణమే రద్దుచేసి నిజమైన లబ్ధిదారులకు ఇప్పించాలని సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు తుని వలస నరసాపురం నేరెళ్ల వలస గంధవరం గ్రామాలలో ల్యాండ్ పోలింగ్ సుమారు 200 మంది రైతులు వద్ద సుమారు 300 ఎకరాల భూమిని తీసుకొని జగనన్న లేఅవుట్లు అభివృద్ధి చేశారు ఈ భూములు కోల్పోయిన రైతులకు డిఫారం భూమికి ఎకరాకు 900 గజాలు ప్రభుత్వ భూమి సాగు చేసిన వారికి 450 గజాలు ఇస్తామని అప్పట్లో ప్రకటించారు భూములు తీసుకుని మూడేళ్లు అయినా నిజమైన లబ్ధిదారులకు నేటికీ ఇస్తామన్న ప్లాట్లు ఇవ్వలేదు అని బాధితులు ఆరోపించారు ఎటువంటి భూములు ఇవ్వని జడ్పిటిసి సభ్యుడు సుంకరి గిరిబాబు అతని బంధువులు తదితరులు అప్పటి తహసిల్దార్ లోకేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్ లు సుమారు 70 ఎకరాల భూమిని వాళ్లకి అనువైన చోట ప్లాట్లు కేటాయింపు చేశారని రైతులు విమర్శిస్తున్నారు ఇప్పటికీ తమకి కేటాయిస్తామన్న ప్లాట్లు కేటాయించలేదని దీనిపై ఆర్డీవోకు మరియు జిల్లా కలెక్టర్కు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని రైతులు ఆరోపించారు తాము భూములు కోల్పోయిన దానికంటే తక్కువ భూమిని రికార్డుల్లో నమోదు చేసి తమకు అన్యాయం చేశారని రైతులు ఆరోపించారు అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా జడ్పిటిసి తన అనుసరులకు కేటాయించిన ప్లాట్లను తక్షణమే రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రిని కలిసిన నూకాంబికా దేవస్థానం ఈవో

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : శ్రీ నూకాంబిక దేవస్థానం నూతన ఆలయ కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బండారి ప్రసాద్ మంగళవారం రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ. 2.06 కోట్లు

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి హుండీ లెక్కించగా రూ. 2,06,11,210/- కోట్లు , బంగారం 0-100-600 మిల్లీ గ్రాములు, వెండి 12 కేజీల 495 గ్రాములు, యు. ఎస్. ఏ 437 డాలర్లు, యు.ఏ. ఈ 60 ధీరమ్స్ , సింగపూర్ 50 డాలర్లు, బ్యాంక్ అఫ్ మలేషియా 20 రింగేట్స్ 40రోజులకు గాను భక్తులు హుండీలో ముడుపులు, మొక్కుబడులు కానుకలు గా సమర్పించి నట్లు ఈఓ వి.త్రినాధరావు, డి. ఈఓ సుజాత తెలిపారు. హుండీ లెక్కింపులో సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి.

ఇచ్చాపురంలో జాతీయ సేవా పథకం

విశాలాంధ్ర - ఆనందపురం : జాతీయ సేవా పథకంలో భాగంగా ఈరోజు ఆనందపురం మండలం గిడిజాల పంచాయితీ ఇచ్చాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిర్యాన్ని సాయి గణపతి ఇంజనీరింగ్ కాలేజ్ సౌజన్యంతో ఓఎస్‌జి ఫౌండేషన్ఏ బీ చారిటబుల్ సొసైటీ సంయుక్తంగా మెడికవర్ సహకారంతో ఏర్పాటు చెయ్యడం జరిగింది గ్రామంలో ఉన్న గిరిజనులు కావడం వారికి హాస్పిటల్స్ దూరంగా ఉండటం వలన గ్రామస్తులకు మంచి వైద్య సదుపాయాలు అందివ్వాలని ఆలోచించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఇక్కడ ఉన్న వారికి వైద్యులచే ప్రతి ఒక్కరికీ బీపీ, షుగర్, ఈసీజీ, కేన్సర్ టెస్ట్ చేసి వారి అవసరం నిమిత్తం ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ జీవి ప్రదీప్ వర్మ, యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్,కాలేజీ పిటీ సార్లు, ఓఎస్‌జి ఫౌండేషన్ ఫౌండర్ శివ దళాయి సెక్రెటరీ చంద్రశేకర్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సంపద కేంద్రం పరిశీలించిన డీపీఓ శిరీషరాణి

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో భీమవరం గ్రామంలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ (సంపద) కేంద్రంను డీపీఓ శిరీషరాణి పరిశీలించారు. మంగళ వారం గ్రామంలో ఆమె పర్యటించి సంపద కేంద్రం నిర్వహణ పై ఆరా తీశారు. పెనుగొల్లు పంచాయతీ కార్యాలయం లో ఇంటి సర్వే మ్యాప్ లు రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాదు, రమేష్, వైసీపీ నాయకుడు గరగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తేదేపా ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పరవాడ : మండల కేంద్రం పరవాడలో బుధవారం నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంత వద్ద భారీగా ఏర్పాటు చేసిన వేడుకలకు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకల్లా టీడీపీ శ్రేణులు అంతా పెద్ద ఎత్తున తరలి రావాలని చిన్నా కోరారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : జాతీయ రహదారిపై మండలం లోని నామవరం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగులుకొని గడ్డి ట్రాక్టర్ దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. వరి పొలాల్లోంచి గడ్డి లోడు వేసుకొని వస్తున్న ట్రాక్టర్ కి విద్యుత్ తీగలు తగలటంతో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి ట్రాక్టర్ లో గడ్డి వాము దగ్ధమైనట్టు స్థానికులు తెలిపారు. అయితే ఈ సంఘటన లో ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు.

190 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు ఏకేసి కాలనీ హాస్పిటల్ నందు ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు సమక్షంలో కేటీఆర్ ట్రస్ట్(ఆడారి తులసిరావు, చారిటబుల్ ట్రస్ట్) సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య, వ్యాధుల పరీక్షా శిబిరమును మంగళవారం ప్రారంభించిన ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి కంటి వైద్య,వ్యాధులకు గురవుతున్నారు. కావున ముందు జాగ్రత్త చర్యగా మన నియోజకవర్గంలో ప్రజల సేవ కొరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని నియోజవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారుఈ శిబిరం నందు సుమారుగా 190 మందికి కళ్ళకు సంబంధిత వ్యాధులు యొక్క ఉచితంగా చేపట్టారు. వారిని గుర్తించి 52 మందికి కళ్ళద్దాలు, 67 మందికి ఆపరేషన్లు అవసరం పడగా వారికి తమ ట్రస్టు తరపున ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ బద్రీనాథ్ గారు, షిఫియార్డ్ వైయస్సార్ ట్రేడ్ యూనియన్ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆల్గా కృష్ణ,వార్డు ప్రెసిడెంట్ వరపాల మహేష్, బాలు, అశోక్, బాలకృష్ణ, తాతబాబు, శ్యామ్, సూర్యనారాయణ, శివ,గణేష్, గోవింద, ప్రసాద్, కన్వీనర్లు, వాలంటీర్స్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది

విశాలాంధ్ర - అనంతగిరి : అనంత గిరి మండలం ఎగువశోభా పంచాయితీ దిగువశోభా గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తడబారికి ఆనంద్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అసలు ఉందా? రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైందని నేటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమని గిరిజన ప్రాంతాల్లో ఏ గ్రామంలో చూసిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయని ఎక్కడ చూసినా అభివృద్ధి శూన్యమని. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో డ్వాక్రా మహిళలు సున్న వడ్డీకే రుణాలు ఇచ్చేవారని గిరిజనులకు ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా వాహనాలు, లోన్ మంజూరు చేసి గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేవారని రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం గిరిజన పక్షపాతి అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం గిరిజన సబ్ ప్లాన్ నిధులు వేరే పథకానికి మళ్ళించడం చాలా దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి ఎన్.సుందరరావు అసెంబ్లీ రైతు అధ్యక్షుడు ఏం.జోగులు వైస్ ప్రెసిడెంట్ జీ.నరేంద్ర మాజీ ఎంపీటీసీ కొండమ్మా టీడీపీ నాయకులు మఠం. శ్యామ్ బిడ్డ లక్ష్మణ్ వీరమళ్ళ.శివ మఠం.మొద్దు రమేష్ పీ.సన్నిబాబు డి.తిరుపతి రావు దుంబారి.శ్యామ్ నరజి.దయానిధి కీళ్లో క్రిష్ణ తదితులున్నారు.

గాజువాకలో విదేశీ ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాకలో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది.గాజువాక ఆటోనగర్ లో గ్రాండ్ వెల్డ్ ఇన్సిట్యూట్ అనే సంస్థ 72 మంది నిరుద్యోగ యువతను పని నిమిత్తం రెండేళ్ళ అగ్రిమెంట్ మీద ఒక్కొక్కరి నుండి 60 వేల రూపాయలు వసూలు చేసి సౌదీ కి పంపింది,ఆరు నెలల తరువాత వీసా రెన్యువల్ కాకపోవడంతో సౌదీ అధికారులు72 మందిని ఇండియాకు పంపించేసారు , భాదితులు తిరిగి గ్రాండ్ వెల్డ్ సంస్థ వద్దకు చేరుకొని తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించారు, సదరు సంస్థ యాజమాన్యం దిక్కున్న వారికి చెప్పుకోమనడంతో భాదితులంతా ఇన్సిట్యూట్ వద్ద తమకు న్యాయం చెయ్యాలని ధర్నాకు దిగారు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపు చేసారు సంస్థపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

న్యాయ పోరాట దీక్షను జయప్రదం చేయండి : శాంతకుమారి

విశాలాంధ్ర - డుంబ్రిగుడ : వైసీపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనం కొరకు బోయ, బెంతు, ఒరియా బిసి-ఎ కులస్తులను ఎస్టీ జాబితా లో చేర్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ నేడు జరుగు ఆదివాసి న్యాయ పోరాట నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఏపీ ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ పి.శాంత కుమారి పిలుపునిచ్చారు. ఎవరు మంగళవారం మండలంలోని సందర్శించిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికె అమాయక ఆదివాసి గిరిజనులకు వర్తించవలసిన హక్కులు చట్టాలు తుంగలో తొక్కుతూ అన్యాయం చేస్తుంది వైసిపి ప్రభుత్వం నని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీసిసి డెలిగేట్ నెంబర్ చిన్నస్వామి మండల అధ్యక్షుడు దయానిధి ఉపాధ్యక్షుడు సులోచన కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు మధు రావు భాస్కర్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యరంగంలో నూతన ఒరవడికి శ్రీకారం

వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వర్రావు

విశాలాంధ్ర - పెందుర్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యరంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని వైసీపీ నగర అదికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వర్రావు కొని యాడారు. దీంతో గ్రామాలు, వార్డు పరిధిలోని దిగువ మధ్యతరగతి ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. జీవీఎంసీ 94 వార్డు పరిధిలోని వెంకటసాయి నగర్ వార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చిన మెడికల్ ఆఫీషర్ డాక్టర్.గోళ్లకోట విష్ణు సాయి, గైనకాలజిస్టు డాక్టర్.శ్రావ్యలకు మంగళవారం ఆయన అభినందనలు తెలియచేసారు. చుట్టుప్రక్కల ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్ కుమార్, హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ సభ్యులు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజ్ పూర్తి వివరాలు ప్రకటించాలి : సీపీఐ

విశాలాంధ్ర - చింతూరు : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ పూర్తి వివరాలు క్షుణ్ణంగా తెలపాలని సిపిఐ డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ అధికారులను కోరారు. చింతూరులో నిర్వాసితులకు రెండవ విడత గ్రామసభ బీసీ కాలనీలోని క్రికెట్ గ్రౌండ్లో అధికారులు నిర్వహించారు. ఈ గ్రామ సభలో గిరిజన, గిరిజనేతరులకు ఇచ్చే ప్యాకేజీ వివరాలు ఒక్కోరకంగా గందరగోళం స్థితిలో ఉన్నారని ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అర్థమయ్యే రీతిలో ప్యాకేజీ వివరాలు తెలపాలనీ కోరారు. దీనికి స్పందిస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విక్టర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం లిస్టులో వచ్చిన పేర్లు తప్పు ఒప్పులు సరిదిద్దటానికేనని, లిస్టులో లేనివారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సాయి కృష్ణ ఎంపీపీ అమల ఎంపీటీసీ చిన్ని సర్పంచ్ కారం కన్నారావు సెక్రటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వారంలో టెండర్లు పిలుస్తాం : మంత్రి రోజా

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, పర్యటక శాఖ ఉన్నతాధకారులు దర్శించుకున్నారు. వీరికీ కార్యనిర్వాహణాధికారి వి.త్రినాథరావు, డి.ఈఓ సుజాత, ఈఈ లు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏ. ఈఓ నరసింహ రాజు, పర్యవేక్షకులు నాయుడు ఘనస్వాగతం పలికారు. తొలుత వీరు స్వామివారికి తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిదప కప్పస్తంభం ఆలింగనం చేసుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు. ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి కొండపై ఉన్న ఆనంద నిలయం సత్రంలో పర్యటక శాఖ, దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తికించారు. తరువాత మంత్రి రోజా విలేఖరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రసాద్ స్కీమ్ రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ఒక్కో దేవాలయానికి సుమారుగా రూ. 50 నుండి 60 కోట్లు మంజూరు చేసారన్నారు. సింహాచలం దేవస్థానం కు రూ.54 కోట్లు మంజూరు చేసారని మంగళవారంతో డిపిఆర్ ఫైనల్ అవ్వటం వలన మరో వారంలో టెండర్లు పిలవటం, నెలరోజుల్లో టెండర్ దారునికి పనులకు శంఖుస్థాపన చేసేందుకు వీలైతే ముఖ్యమంత్రి రావచ్చునని అన్నారు. ఒక సంవత్సరంలో మొత్తం పనులు పూర్తి అవుతాయన్నారు.

వంతాల రామన్న... సేవలు అమోఘం

విశాలాంధ్ర - పాడేరు : అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చెయబోతున్న వంతాల రామన్న సేవలు అమోహం.... ముంచంగిపుట్టు మండలం, బాబుశాల పంచాయతీ ,బల్లిగూడ గ్రామంలో గత రెండు రోజులు క్రితం ముంచంగిపుట్టు బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలలో 5 వ తరగతి చదువుతు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో మరణించిన్న సంగతి తెలుకొని వెళ్ళారు. ఈ విషయాన్ని తెలుసుకుని కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆగ్రామంలో చేరుకుని కుటుంబానికి ఆర్థికంగా, నిత్యావసర సరుకులు, కిరాణా కుటుంబానికి సహాయంగా అందచేశారు.హుకుంపేట మండలం, రీడబంద గ్రామంలో వంతాల వారి నామ కరణనికి విశిష్ట అతిథిగా హాజరైన, వంతాల రామన్న చిన్నారి ని ఆశీర్వదించారు. అదేవిధంగా కోటగుమ్మం, గుమ్మడిగందువ గ్రామాలలో సందర్శించి సీసీ రోడ్డు, మంచినీరు, ఇల్లులు, డ్రైనేజీ, ఇలా కొన్ని సమస్యలను అడిగితెలుసు కున్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు 2014లో ఎంపీ ఎమ్మెల్యే అలాగే 2019లో ఎమ్మెల్యే గెలవడానికి కీలక పాత్ర వహించిన రాజకీయ ఉద్దండుడు కూడా కళ్యాణం, నాని, సోమేశ్ కుమార్, వెంకటరావు, ప్రసాద్, భాస్కరరావు పాల్గొన్నారు.

పరీక్షలపై ఆందోళన వద్దు : డీఈవో వెంకటలక్ష్మమ్మ

విశాలాంధ్ర - కె.కోటపాడు : ఏప్రిల్ 3 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ విద్యార్థులకు సూచించారు. కే.కోటపాడు హై స్కూలను ఆమె సందర్శించి టెన్త్ విద్యార్థులకు నిర్వహిస్తున్న హిందీ తరగతులను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. పరీక్షా సమయం కంటే ముందుగానే కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలని అన్నారు. పాత వలస హై స్కూల్ టీచర్లకు షోకాజ్ మండలంలోని పాతవలస హై స్కూల్ నిర్వహణ లోపాలపై హెచ్ ఎం శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులకు డిప్యూటీ డిఇఓ ప్రేమ్ కుమార్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ డిఈఓ హైస్కూల్‌కి వచ్చి మధ్యాహ్న భోజనం నాణ్యత, లెసన్ ప్లానింగ్, వర్క్ బుక్స్, బైజుస్ ట్యాబుల వినియోగం తదితర వాటిని పరిశీలించి వీటిలో లోపాలను గుర్తించి ఉపాధ్యాయులకు షోకాజు నోటీసు ఇచ్చారని ఎంఈఓ టి మధుమూర్తి తెలిపారు.

31న అఖిలపక్షం బంద్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - అరకులోయ : అరకు లోయ బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించి తలపెట్టిన రాష్ట్ర బందును విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక గిరిజన భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర జనసేన అరకు పార్లమెంట్ ఇన్చార్జి బొంపూర్ గంగులయ్య లు మాట్లాడుతూ బోయాలను వేస్ట్ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసిన గిరిజన ప్రజాప్రతినిధులు మౌనం దాల్చి ఉండడం దుర్మార్గమన్నారు గిరిజనులకు అన్యాయం జరుగుతే గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు ద్రోహులుగా గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారరన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర - అచ్యుతాపురం : వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించారని యలమంచిలి ఎమ్ఎల్ఏ యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పర్చిన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మండలంలో 14,463 మంది వైఎస్ఆర్ ఆసరా లబ్ధిదారులకు రూ.11.31 కోట్ల చెక్కును మాజీ డిసిసిబి చైర్మెన్ యు.సుకుమార వర్మ చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమానికి ఎమ్‌పిపి కోన సంధ్య లచ్చన్నాయుడు, జెడ్పిటిసి లాలం రాము, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్ తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులకు బిల్లులు చెల్లించండి

కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు, పీసీసీ అధికార ప్రతినిధి సూరిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు బిల్లులు చెల్లించండంటూ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొర్ర సూరిబాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అన్న చందంగా తయారైందన్నారు. బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నామని మహిళలను మోసగిస్తున్న వైకాపా ప్రభుత్వం పనులు చేసిన వారికి డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. పనులు చేసిన గుత్తే దారులకు బిల్లులు చెల్లించకపోవడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఈ ప్రభుత్వంలోనే చూసామన్నారు. ఉపాధి పనులకు వెళ్లిన సాధారణ కూలీలకు సైతం వారాలు, నెలల తరబడి డబ్బులు చెల్లించకుంటే శ్రమించిన కూలీలు ఏమి తిని బ్రతకాలని ఆయన ప్రశ్నించారు. వలసలు వెళ్లే విధానాన్ని రూపుమాపాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించిందని ఆయన గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరడమే గాక గ్రామాలు సైతం బాగుపడ్డాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అటువంటి ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు సైతం నేడు సకాలంలో డబ్బులు చెల్లించలేని స్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందని అన్నారు. గడపరాయి గ్రామంలో తన ఆధ్వర్యంలో రోజుకు సుమారు 150 మందికి పైగా ఉపాధి పనులు నిర్వహిస్తే నేటికీ 8 వారాలు పూర్తి కావస్తున్న ఒక్క పైసా జమ చేయకపోవడం ఆ శాఖ అధికారుల అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఒక రాజకీయ పార్టీ నాయకునిగా ఉన్న తన ఆధ్వర్యంలో జరిగిన పనులకే ఇంతవరకు డబ్బులు జమ చేయని అధికారులు సామాన్య కూలీలకు ఏ విధంగా ఇబ్బంది పెడతారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్పొరేట్ శక్తులకు తప్ప సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు చెల్లించవలసిన సొమ్మును వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

వైయస్సార్ ఆసరాతో ఆర్థిక స్వావలంబన : ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

విశాలాంధ్ర - మాకవరపాలెం : ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. మాకవరపాలెం మండలం తామరం జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో మంగళవారం మూడో విడత వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం మూడో విడత ఆసరా మొత్తాన్ని జమ చేయడం జరిగిందన్నారు. మహిళలను లక్షాధికారులను చేసే దిశగా పాలనలో మేలు జరుగుతోందన్నారు. ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా పారదర్శకంగా పాలన అందిస్తు న్నారన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నా రన్నారు. మాకవరపాలెం మండలానికి సంబంధించి 9కోట్ల 26 లక్షల రుణమాఫీ చేయడం జరిగిం దన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీలో 73వేల మందికి ఆసరా లబ్ధి చేకూరుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు రుత్తల వాసు, వైస్ ఎంపిపి లక్ష్మీ, తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం, నాయకులు హరి బాబు, కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు నాగేశ్వరరావు, తామరం ఉప సర్పంచ్ ప్రసాద్, మాకవరపాలెం ఎంపిటిసి రుత్తల సర్వం, నాయకులు భద్రాచలం, భీమిరెడ్డి గోవింద, వైస్ ఎంపిపి రాజారావు, తహాశీల్దార్ ప్రసాదరావు, ఎంపిడిఓ అరుణశ్రీ, ఏపిఎం చినబాబు, వెలుగు, అంగన్వాడీలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

హైజాక్ చేస్తూ సమాంతర పోరాటాలు మంచిది కాదు : ఆదివాసీ జేఏసీ

విశాలాంధ్ర - జికెవీధి : హైజాక్ చేస్తూ సమాంతర పోరాటాలు మంచిది కాదని ఆదివాసీ జెఏసి జిల్లా మహిళ ప్రతినిధి శ్యామల వరలక్ష్మీ అభిప్రాయ పడ్డారు. సోమవారం ఆమె మాట్లాడుతూ బోయ వాల్మీకి కులస్తులను గిరిజన జాబితాలో కలపాలని అసెంబ్లీలో తీర్మాణానికి వ్యతిరేఖంగా ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పా మిగతా రాజకీయ పార్టీలలో ఉన్న ఆదివాసీ నాయకులందరు ఈ నెల 31 తేదీన మన్యం బంద్‌కు పిలుపునిస్తే ఒక రాజకీయ పార్టీ అనుబంధ గిరిజన సంఘం అదే రోజు తమ సంఘం ఆధ్వ ర్యంలో బంద్ చేస్తున్నట్లు ప్రకటించడం చూస్తే ఆదివాసీలలో ఐక్యత లేదని చెప్పడమే కదా అని, గతం నుండి కూడా ఈ సంఘం ఇలాగే చేస్తుందని,ఆదివాసీ జెఏసి కార్యక్రమాలకు పిలుపునిస్తే అంతకు ముందురోజు కానీ, అదే రోజు కానీ తమ సంఘం ఆధ్వ ర్యంలో కార్యక్రమాలు చేస్తున్నట్లు ప్రకటించు కోవడం పరిపాటుగా జరుగుతుందన్నారు. ఇలాంటి పొరపాటు చేయ మని ఆ గిరిజన సంఘానికి వారి పార్టీ అధిష్టానం చెపుతుందా లేదా ఈ పేరుతో వారి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని చూస్తున్నారా లేదా ఆదివాసీ జెఏసి ని దెబ్బ కొట్టాలని ఆ సంఘంలో ఉన్న గిరిజననాయకులు అను కొంటు న్నారా అని, 2020 జనవరి 5, 6 తేదీల్లో విశాఖమన్యం బంద్ ప్రకటిస్తే, 7వ తారీఖున దేశవ్యాప్త కార్మికుల సమ్మె ఉండగా, 7వ తేదీన కూడా మన్యం బంద్ ఉన్నట్లు ఆ సంఘం ప్రకటించిందన్నారు. ప్రభుత్వవెబ్‌సైట్లలో వాల్మీకి, బగత, గౌడు ఉపజాతులను తొలిగిస్తే దానికి నిరసన తెలపడానికి ర్యాలీ చేయడానికి ఆదివాసీ జెఏసి ప్రకటించగా,కొంతమంది ఉద్యో గులు ఆ ర్యాలీ కోసం ప్రచారం చేస్తున్నారని, ఆ ఉద్యోగుల మీద ఫిర్యాదు చేయించి మెమోలిప్పించిన ఘనత ఆ గిరిజన సంఘానిదన్నారు. 2022 డిసెంబర్ 30వ తేదీన ఆదివాసీ గర్జన పాడేరులో పెడితే హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేఖంగా చలో ఎర్రవరం కార్య క్రమాన్ని ఆ గిరిజన సంఘం చేసింద న్నారు. ప్రస్తుతం ఈ నెల 31న ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో ఆదివాసీలు మన్యం బంద్ ప్రకటిస్తే దానిని కూడా హైజాక్ చేయాలని శోచనీయమని ఆమె అన్నారు.

ఈ కామర్స్ ఎగుమతుల వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ కీలక మార్కెట్

- అమెజాన్ ఇండియా గ్లోబల్ ట్రేడ్ డైరెక్టర్ భూపేన్ వాకంకర్

విశాలాంధ్ర- విశాఖ సిటీ : ఈకామర్స్ ఎగుమతుల వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ కీలక మార్కెట్ అని అమెజాన్ ఇండియా గ్లోబల్ ట్రేడ్ డైరెక్టర్ భూపేన్ వాకంకర్ తెలిపారు. మంగళవారం నగరంలో స్థానిక హెూటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రొఫెల్ స్టార్టప్ యాక్సిలరేటర్ (ప్రొపెల్ ఎస్- 3) మూడో సీజన్ న్ ను అమెజాన్ ఇండియా ప్రారంభించినట్లు ఆయన ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగ దారులను చేరుకోవడానికి అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్లు, స్టార్టప్లకు మద్దతును అందించడానికి దీన్ని రూపొందించామని చెప్పారు. ప్రొపెల్ ఎస్ 3 అంతర్జాతీయ మార్కెట్లలో లాంచ్ అయ్యే 50 డి 2 సి స్టార్టప్ లకు మద్దతు ఇస్తుందన్నారు. భారతదేశం నుంచి గ్లోబల్ బ్రాండ్లను సృష్టిస్తుందని అన్నారు. ఈ ప్రోగ్రాంలో పాల్గొనేవారికి ఏడబ్ల్యుఎస్ యాక్టివేట్ క్రెడిట్స్, యాడ్స్ క్రెడిట్స్, లాజిస్టిక్స్, అకౌంట్ మేనేజ్మెంట్ మద్దతుతో సహా 1.5 మిలియన్ డాలర్లకు పైగా మొత్తం రివార్డులను గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుందని వెల్లడించారు. టాప్-3 విజేతలకు ఈక్విటీ ఫ్రీ గ్రాంట్ కింద 100 వేల డాలర్లు లభిస్తాయన్నారు. అమెజాన్ పాల్గొనే స్టార్టప్ లు క్లబ్, వెలాసిటీ లాంటి రెవెన్యూ ఆధారిత ఫైనాన్సింగ్ సంస్థలతో కనెక్ట్ కావడానికి సహాయపడుతుందని అన్నారు. ఇవి స్టార్టప్లకు వారి వ్యాపారాన్ని పెద్ద ఎత్తున విస్తరించడానికి క్యూరేటెడ్ ఆఫర్లను అందిస్తాయని చెప్పారు. ప్రస్తుతం తమ ఈకామర్స్ ఎగుమతుల వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ కీలక మార్కెట్ అని, రాష్ట్రం నుంచి కొత్త విక్రేతలు, స్టార్టప్లు వచ్చి తమ ఎగుమతులు వ్యాపారం కోసం అమెజాన్ ను ఎంచుకుంటున్నాయని తెలిపారు. ప్రొపెల్ సీజన్ 3ని ప్రారంభించడానికి సంతోషిస్తున్నామని చెప్పారు. 2025 నాటికి భారత్ నుంచి 20 బిలియన్ డాలర్ల ఈ-కామర్స్ ఎగుమతులకు అవకాశం కల్పించాలన్న మా నిబద్ధతలో ఈ కార్యక్రమం కీలక భాగమని చెప్పారు.

కోళ్ల వ్యర్ధాలతో దుర్గంధం

విశాలాంధ్ర - నాతవరం : మండల కేంద్రమైన నాతవరం తాండవ రోడ్డు చాకలిగెడ్డ వద్ద చనిపోయిన కోళ్లను పారివేయడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఇటుగా రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. కుళ్లిన కోళ్లను కుక్కలు తింటుండమే కాకుండా అటుగా వెళ్లే వారిని అవి వెంబడిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కొందరు కోళ్ల ఫారాల యాజమానులు తరచూ ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని, అధికారులు స్పందించి వారికి ప్రత్యేక సూచనలు చేయాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

విశాలాంధ్ర - మాడుగుల : మండల కేంద్రంలో విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందింది. వంతాల పంచాయతీ తోట మామిడి గ్రామంలో ఓ గిరిజనుడికి చెందిన ఎద్దు గ్రామ సమీపంలో మేత మేస్తూ.... కరెంట్ ఇనుప స్తంభం దగ్గర వెళ్లేసరికి విద్యుత్ షాక్ తగిలింది. అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్తు శాఖాధికారులు స్పందించి నష్ట పరిహారం అందజేయాలని కోరుతున్నారు.

పౌష్టికాహార లోపాన్ని పారద్రోలుదాం..గర్భిణీలు, బాలింతలకు అవగాహన



విశాలాంధ్ర - చింతపల్లి : పౌష్టికాహార లోపాన్ని పారద్రోలి ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని గొంది పాకల సర్పంచ్ సాగిన వరలక్ష్మి ఎంపీటీసీ సభ్యుడు తాంబేల మోహనరావు అన్నారు. పౌష్టి కాహార పక్షోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ లంబసింగి సెక్టార్ పరిధిలోని చిక్కుడు బట్టి గ్రామంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు ఆ సెక్టార్ సూపర్వైజర్ షేక్ గౌహరున్నీషా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి పౌష్టి కాహార పక్షోత్సవాలను నిర్వ హించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిలో భాగంగా ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో చిక్కుడు బట్టి గ్రామంలో మంగళ వారం నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు సెక్టారు పరిధిలోని అంగన్వాడీలు చిరుధాన్యాల (మిల్లెట్స్) తో తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించే కార్య క్రమంలో తాము భాగస్వాములం కావడం సంతోషంగా ఉందన్నారు. మన్యంలో ఐసిడిఎస్ ద్వారా పౌష్టి కాహారం అందిస్తున్నప్పటికీ చాలా మంది ఆ పౌష్టిక ఆహారాన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోకపోవడం వలన పౌష్టికాహార బాధితులు మ న్యంలో అధికంగా ఉంటు న్నారన్నారు. ఈ దశలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలను కూడా కలిపి ఆహార పదార్థాలు తయారు చేసుకుని భుజించే పద్ధతిని అలవాటు చేసేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దీనివలన ముందుగా గర్భిణీలు, బాలింతలు పౌష్టిక లేమి లేకుండా ఉండే అవకాశం ఉందన్నారు. తద్వారా పుట్టే బిడ్డ మొదలు పిల్లలు ఆరోగ్య వంతులుగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో తల్లుల పాత్ర కీలకమని వారు గుర్తు చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యురాలు రాజేశ్వరి, స్థానిక ఉపాధ్యాయుడు ఉల్లి బాబురావు, చిక్కుడు బట్టి అంగన్వాడీ కార్యకర్తలు కమల, గంగ, దేవి, సెక్టార్ పరిధిలోని మిగిలిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, అధిక సంఖ్యలో తల్లులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారుల దుస్థితి మీద దృష్టిసారించండి

జీఎస్పీ నేత సూదికొండ మాణిక్యాలరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రజలు ఎదురుకుంటున్న ప్రధాన సమస్య అయిన రహదారులు దుస్థితి మీద ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి నుండి పలు ప్రాంతములు వెళ్లే రహదారులు అత్యంత దారుణంగా ఉన్నాయని రోడ్డు అంతా గోతులుతో నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటున్నారనీ అన్నారు. చిన్నపాటి చినుకులుకు సైతం గోతులులో నీరు చేరి అవి రోడ్డులేనా లేక చెరువులా అనే విదంగా మారి ప్రయాణికులు ను ప్రమాదములు పాలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించక పోవడం అత్యంత దారుణం అని మాణిక్యాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ప్రభుత్వాలు మారుతున్నా అనకాపల్లి లో రహదారులు సమస్యలు పరిష్కారం కాకపోవడం దురదృష్టకరం అని అన్నారు ఆయా ప్రాంతముల అభివృద్ధి లో రహదారులే ముఖ్య పాత్ర పోషిస్తాయనే విషయమును ఇక నైనా గుర్తించి ఆయా రహదారులు నిర్మాణం లేదా కనీసం మరమ్మత్తులు అయినా చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించలని మాణిక్యాల రావు విజ్ఞప్తి చేశారు.

వి.రామన్నపాలెంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవీపట్నం మండలంలోని వి. రామన్నపాలెం పంచాయితీలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు దేవీపట్నం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు, అంతకు ముందు ఇటీవల జరిగిన ప్రమాదంలో ఇల్లు అగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయిన నెరం పాండవులు కుటుంబానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రూ.5000 నగదు,100 కేజీల బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లు బట్టలు అందజేశారు. అనంతరం జరిగిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మట్టా మెహర్ బాబా గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి మాగాపు బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ళ చంటి బాబు, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు నాగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు కోండ్ల కొండా రెడ్డి, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, రాజీవ్, నాగేశ్వరరావు, పాముగండి పంచాయతీ మాజీ సర్పంచ్ కోసు అచ్చిబాబు, మంగ, వార్డు మెంబర్స్,ఐటీడీపి అంజిరెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో వికలాంగుడుకి వీల్‌చైర్ అందజేత

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామానికి చెందిన మామిడి గోవింద్‌కు అనే వికలాంగుడుకి జనసేన పార్టీ తరఫున వీల్‌చైర్‌ను మంగళవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్య క్రమాలు చేస్తున్నామని, దీనిలో భాగంగా వికలాంగుడు గోవింద్‌కు వీల్‌చైర్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం వికలాంగుడు గోవింద్ మాట్లా డుతూ తనకు వీల్‌చైర్‌ను అందజేసిన జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సూర్య చంద్రకు, జనసైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్రి సురేష్, కర్రి సంతోష్, మామిడి శ్రీను, నంబారు ప్రసాద్, భీమిరెడ్డి అమేష్, మాకిరెడ్డి వెంకటరమణ, కొండ మంగరాజు పాల్గొన్నారు.

ఘనంగా పోషకార వార్షికోత్సవాలు!

విశాలాంధ్ర - పెందుర్తి : పాత పెందుర్తి, రాతి చెరువు అంగన్వాడి కేంద్రాల్లో మంగళ వారం ఏరియా సూపర్వైజర్ వేగి గీతాలక్ష్మి ఆధ్వర్యంలో పోషకార వార్షికోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల తల్లులుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎం.నాగమణి, ఎస్ ఝాన్సీ, ఎస్ ధనలక్ష్మి, జయలక్ష్మి, స్థానిక ఏఎన్ఎం స్వర్ణలత, ఎమ్మెస్ కె, ఆశా వర్కర్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాలలో వీడ్కోలు వేడుకలు

విశాలాంధ్ర - యలమంచిలి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలని, పరీక్షల సమ యంలో మంచి పౌష్టి కాహారం తీసుకుంటూ, వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణంలో రవీంద్ర భారతీ పాఠశాలలో జరిగిన పదవ తరగతి వీడ్కోలు వేడుకల్లో భాగంగా ప్రధానో పాధ్యాయురాలు ఎమ్. సత్య కళావతి సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంచి మార్కుల సాధనకు ఇచ్చిన ప్రశ్నల ననుసరించి సరైన జవాబులను రాయలన్నారు. ఈ సందర్భంగా పాఠ శాలలో చదువుతున్న తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎ.జి.ఎమ్.మూర్తి, డి.ఐ. గోవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో ఒకరు మృతి.. నలుగురు గాయాలు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో కారు డ్రైవరు నిద్రమత్తులో చెట్టును ఢీ కొట్టింది. కారు(ఓ అర్ 10హెచ్ 3015)లో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి అక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సాలోని కోరాపుట్ కు చెందిన మోనాలిసా బిసోయి, బింబాదర్ బిసోయి, పూలరాణి బిసాయ్, లక్ష్మీ బిషోయ్, చిదంబర్ అనే వ్యక్తులు ఒడిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ నుండి హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా నిద్రమత్తులో డ్రైవరు చింతూరు మండలంలోని బొడ్డుగూడెం వద్దకు రా గానే ఒక చెట్టుకు ఢీ కొట్టాడు. దీంతో కారులో ప్రయాణిస్తున్న చిదంబరం అనే వ్యక్తి అక్కడక్కడ మృతి చెందాడు. మిగతా వారు మోనాలిసా, బింబాదర్ , పుల రాణి, లక్ష్మి లకు గాయాలయ్యాయి. వీరిని ఏడుగురాళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలు చేసి అనంతరం మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాలీసెట్ ప్రవేశ పరీక్ష

చింతపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రేరణ పేరిట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాలిసెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందని చింతపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎస్సై అరుణ్ కిరణ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న 450 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి, అర్హత పొందిన 120 మంది విద్యార్థిని, విద్యార్థులకు అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం ప్రశాంతి నికేతన్ కళాశాలలో 30 రోజులు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా జేఈఈ, ఐఐటి, ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు ప్రేరణ ద్వారా పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి సహకారంతో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఏప్రిల్ నుంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో మే 10న పాలీసెట్ పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొంది ఉన్నత చదువులు చదివేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మినీ వ్యాన్ , బైక్ ఢీ.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : అల్లూరి జిల్లా మారేడుమిల్లి శివారులో సోమవారం సాయంత్రం మారేడుమిల్లి మండలం డివి కోట గ్రామానికి చెందిన తుమ్ముడుమంగిరెడ్డి, కొడవటి లంక గ్రామానికి చెందిన కత్తుల శ్రీనివాస్ రెడ్డి మోటార్ బైక్ పై రంపచోడవరం వెళు తుండగా ఎదురుగా ఉల్లిపాయలోడుతో వస్తున్న మినీ వ్యాన్ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది విజయ్, ప్రవీణ్ అక్కడికి చేరుకుని గాయపడ్డ వ్యక్తులను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మన్యం బంద్ ను విజయవంతం చేయండి : ఆదివాసీ జేఏసీ

విశాలాంధ్ర - దేవీపట్నం : బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు అంటూ ఈనెల 31వ తేదీన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు గిరిజన సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో బంద్‌కు ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, మోటర్ యూనియన్ నాయకులు, వాహనదారులు, ప్రజలందరూ సహకరించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బోయ వాల్మీకి, బెంతు ఒరియ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేయందుకు చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని ఈనెల 31వ తేదీన ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్త మన్యం బందులో భాగంగా దేవీపట్నం మండల కేంద్రమైన ఇందు కూరుపేట లో జరిగే మన్యం బందుకు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, మోటర్ యూనియన్ నాయకులు, వాహనదారులు, ప్రజలందరూ సహకరించాలని ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు అఖిలపక్షం పిలుపునిచ్చిందన్నారు. కావున ఆదివాసి సంఘాల నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్షం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు,యువతీ, యువకులు, మహిళలు, సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీలు, జడ్పిటిసిలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అధికారాలకు అవగహన లేకుండా ఎలా గ్రామ సభ నిర్వహిస్తారు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు గ్రామంలో బీసీ కాలనీ నందు రెండో రోజు పోలవరం ఆర్ అండ్ ఆర్ గ్రామ సభల్లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులను మీకే అవగాహన లేదు ముంపు ప్రజలకు ఎలా అవగహన పరుస్తారు అంటూ అధికారాలను నిలదీశారు.పోలవరం ఆర్ అండ్ ఆర్ పరిహారం పొందడం నిర్వాసితుడా హక్కుని నిర్వాసితుల కుటుంబాలను గుర్తించడం ప్రభుత్వ బాధ్యతని. 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఒక కుటుంబం అని .ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ 2013 చట్ట ప్రకారంగా అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని . ఆర్ అండ్ ఆర్ 2013 చట్ట ప్రకారంగా ప్రతి కుటుంబానికి ఏ సదుపాయాలు వస్తాయో ప్రభుత్వ అధికారులు వివరించడంలో విపులమయ్యారని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి ఆరోపించారు.

గాజువాక కన్వీనర్‌గా నియమితులైన డా.కరణంరెడ్డి, నరసింగరావు

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాక నియోజకవర్గం బారతీయ జనతా పార్టీ కన్వీనర్‌గా పాతకర్నవానిపాలెంలో నివాసం ఉంటున్న డా.కరణంరెడ్డి నరసింగరావు (కేఎస్ఆర్)ని బీజేపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు నియమించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ తనను గుర్తించి తనకు కన్వీనర్ గా పదవీ బాధ్యతను ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకి సహకరించిన మిగతా పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా అందరినీ కలుపుకొని పని చేస్తానని నరసింగరావు అన్నారు. పలువురు బీజేపి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. కేఎస్ఆర్ అభిమానులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

ఉత్సవానికి పైలా ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కే.కోటపాడు : మండలం మర్రివలస గ్రామంలో ఘనంగా నిర్వహించిన పైడి తల్లమ్మ అమ్మవారి ఉత్సవ కార్యక్రమంలో మాడుగుల నియోజాకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని స్థానిక నేతలకు శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం తిలకించి కళాకారులను అభినందించారు. పండగ సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమానికి తన వంతుగా 5 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కన్నూరు సత్యనారాయణ, కన్నూరు పోతన్న, కొచ్చెర్ల అశోక్, కన్నూరు సన్యాసి నాయుడు, పొంతపల్లి ఈశ్వరరావు, మాడిస చిన దేముళ్ళు, మాడిస సింహాద్రి, మాడిస సూర్యనారాయణ, మాడిస పెద దేముళ్ళు, సీముసురు అప్పలకొండ, నరేం తాతబాబు, సీముసురు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతలు తీరేనా....సామాన్యులు కొనలేని స్థితిలో చింతపండు

దిగుబడి లేక విలవిలాలడుతున్న గిరిజనులు...దళారుల చేతిలో దగా?

విశాలాంధ్ర - దేవీపట్నం : మన్యంలో గిరిజనులు ఆర్థిక స్వావలంభనకు ప్రధాన ఆర్థిక వనరుగా ఉండే చింతచెట్లను కాపు కాచి పంట చేతికోచ్చే వరకు నాలుగు డబ్బులు చేతికొస్తాయని కొండంత ఆశతో గిరిజనులు ఎదురుతెన్నులు చూస్తుండటం పరిపాటి. మన్యంలో ప్రతి ఇంట ఒకటో రెండో చింతలు ఉంటాయి. దీనికి తోడు మెరక పొలాల్లో కొండపోడు వ్యవసాయం లోను చింతలు అధికంగా ఉంటాయి. ఏటా చింతచెట్ల వలన ప్రతి కుటుంబం రూ ఇరవై నుంచి యాభై వేల వరకు ఆదాయం ఒనగూరుతుందంటే అతిశయోక్తి కాదు. అటువంటిది గత రెండేళ్లుగా చింతలు కాపుకు రాక ఈ ఏడాదైనా దిగుబడి బాగా వచ్చి తమ కష్టాలు తీరతాయని గిరిజనులు కొండంత ఆశతో కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూశారు. సరైన కాపు లేక ఉసూరు మంటున్నారు. అక్కడక్కడా కొద్దో గొప్పో చింతలు అక్కడక్కడా కాసినా అది కష్టం తమది లాభం కాస్త దళారుల పాలవుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉండగా సామాన్యులు చింతపండును పెరిగిన రేట్లతో కొనలేని పరిస్థితి నెలకొంది.సామాన్యులకిది అందని ద్రాక్షలా పరిణమించిందని సమాన్యులు వాపోతున్నారు.గతంలో రూ. యాభై,అరవై కిలో చింతపండు కాస్త దిగుబడి లేక మార్కెట్లో కిలో చ రూ.100 నుంచి రూ. 180 వరకు పెరిగింది. దీంతో సామాన్యులు చింతతో చింతపండుకు ప్రత్యన్మయం చూసుకుంటున్నారు.

పివిటిజిల అభివృద్ధికి సంపూర్ణ డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - పాడేరు : ఆదివాసీలు (పివిజిటి) సామాజిక స్థితి గతులపై సమగ్రమైన డేటా సేకరించాలని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ మంగళవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో 11 మండలాల ఎంపిడి ఓలు, స్పష్టం చేసారు.తాహశీల్దారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆదిమ జాతి గిరిజనులు(పిలిటిజిలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని స్పష్టం చేసారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో నివశిస్తున్న ఫోర్ట్, గదబ, కోదు సామాజిక వర్గాల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. పివిటిజి గ్రామాల్లో విద్యుత్తు, రహదారుల నిర్మాణాలు, తాగునీటి సదుపాయాల వంటి సామాజిక అభివృద్ధి, గృహ నిర్మాణాలు, స్వయం ఉపాధి పథకాలు వంటి వ్యక్తిగత లబ్ది చేకూరుతోందన్నారు. ఎంపిడిఓలు, తాహశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సచివాలయం సిబ్బంది. సహకారంతో పివిటిజిల జనాభా, ఉపకులాల వారీగా వివరాలతో సమగ్రమైన డేటా సేకరించాలని చెప్పారు. పివిటిజిల డేటా సేకరణ పక్కాగా ఉండాలని సూచించారు. గతంలో సేకరించిన వివరాలలో తప్పులు ఉన్నాయని వాటిని అధికారుల సమన్వయంతో పని చేసి కచ్చితమైన డేటా సేకరించాలని అన్నారు. వారం రోజులలో డేటా సమర్పించాలని ఆదేశించారు. పివిటిజిల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. తాగునీటి సదుపాయాలు, రహదారి సౌకరాయలు, వైద్య సదుపాయాలు, గృహ నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్ సౌక్యరాలు, డిఆర్‌డిపోలు, సంక్షేమ పథకాల వివరాలు సేకరించాలని సూచించారు. గతంలో సేకరించిన డేటాలో ఉన్న తప్పులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తప్పులు లేకుండా డేటా సేకరించి వారం రోజుల్లో ఐటిడి ఏ కు సమర్పించాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఐటిడి ఏపిఓలు ఎం. వేంకటేశ్వరరావు, వి ఎస్ ప్రభాకర రావు, డిఎల్‌పిఓపిఎస్ కుమార్, ఎంపిడిఓలు, తాహశీల్దారులు, అరకు వ్యాలీ గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివి ఆర్ ఎం రాజు, కె. వేణు గోపాల్, పిఐయుఇఇ కె. లావణ్య కుమార్, పి ఆర్ ఇ ఇ కొండయ్య పడాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా కృష్ణ, డి ఎల్ పి ఓ పి.ఎస్. కుమార్, జి సిసి డి ఎం. కె. పార్వతమ్మ, పాడేరు ఎంపిడి ఓ నవీన్ సాయి, 11 మండలాల ఎంపిడి ఓలు, తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక సహాయం కోసమై ఆసరా

విశాలాంధ్ర - రాంబిల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని,అధికారం చేపట్టక ముందు తన పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని అందుకనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనందిస్తున్నారని నియోజకవర్గ శాసన సభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన రాంబిల్లిలో ఆసరా పథకం మూడవ విడతలో 1152 డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రూ.8.12కోట్ల రూపాయల చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ యు.సుకుమార్ వర్మ,తహశీల్దార్ పి. భాగ్యవతి,జెడ్పీటీసీ ధూళి నాగరాజు, ఎంపీపీ జి.శిరీషా, వైఎస్ ఎంపీపీలు, కొటావు లక్ష్మి, కశిరెడ్డి నర్సింగరావు, వైసీపీ మండల కన్వీనర్ పి.కిషోర్, మాజీ కన్వీనర్ జె.శ్రీనుబాబు, సచివాలయం మండల కన్వీనర్ కొవిరి రామకృష్ణ,వెలుగు ఇన్చార్జి ఏపీఓ కోటి,సిసి నూకరాజు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఆదివాసీల హక్కులను కాలరాయడం కుట్రలో భాగమే

బోయవాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చడం..! ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రద్దు చేసేవరకు పోరాడుదాం..!!

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపు

విశాలాంధ్ర - జిమాడుగుల : ఈ నెల 24న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బోయవాల్మికులు, బెంతోరియ కులాలను ఆదివాసీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆదివాసీలకు జల్, జంగల్, జమీన్ పై హక్కులనూ, అధికారాన్ని కాలరాచి ఆదివాసేతర బడా భూస్వాముల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలనూ నెరవేర్చడానికే. ఈ నిర్ణయాన్ని ప్రతిపక్ష టీడీపీ, బీజేపీలు కూడా ఆమోదించి అవి తమ వర్గస్వభావాన్ని చాటుకున్నాయి. ఆదివాసీ రిజర్వేషన్ ను ఉపయోగించుకొని ఆదివాసీల ఓట్లతో గెలిచిన ఏడుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు కూడా ఈ నిర్ణయాన్ని ఆమోదించి తాము దోపిడీవర్గ సేవకులమేనని నిరూపించుకున్నారని,భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట మావోయిస్టులు మంగళవారం ఒక లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో సారాంశం ఈ విధంగా ఉంది ఆదివాసీలు అనేక చారిత్రాత్మక పోరాటాలు జరిపి 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీలకు కొన్ని ప్రత్యేక హక్కులు, అధికారాలను సాధించుకున్నారు. తిరిగి ఆ హక్కులను రక్షించుకోవడానికి జల్, జంగల్, జమీన్ పై అధికారం కోసం పోరాడుతూ ఎన్నో త్యాగాలను చేస్తున్నారు. ఇవి గిరిజనేతర బడా భూస్వాములకూ, కార్పొరేట్ సంస్థలకు తీవ్రమైన ఆటంకంగా ఉన్నాయి. ఆదివాసీలు నివసించే అటవీ ప్రాంతంలో ఉండే సహజ సంపదనూ, వనరులను దోపిడీ చేయడానికి ఆటంకంగా ఉన్న ఆదివాసీల ప్రత్యేక హక్కులను హరించివేయడానికి దోపిడీవర్గ ప్రభుత్వాలు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, అణచివేత ద్వారా కొత్త చట్టాలను రూపొందిస్తూ నిర్ణయాలు తీసుకోవడానికి పూనుకుంటున్నాయి. అందులో భాగంగానే గతంలో 1/70 చట్టసవరణకు ప్రయత్నించి ఆదివాసీల ప్రతిఘటనతో వెనక్కి తగ్గారు. అయితే వేరువేరు రూపాలలో తమ ప్రయత్నాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. జీవో నంబర్ 3ను రద్దు చేసి ఆదివాసీ ప్రాంతాలలో ఉపాధ్యాయ పోస్టుల నియామకాలలో ఆదివాసేతరులను నియమించి స్థానిక ఆదివాసీల ఉపాధిని దెబ్బతీసారు. ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసేతరులకు ఇంటి నిర్మాణ స్థలాలను కేటాయిస్తూ వైఎస్ఆర్సీపీ ఒక కొత్త జీవోను తీసుకువచ్చింది. దీని ద్వారా ఆదివాసేతర బడా భూస్వాములు, వ్యాపారులు, కార్పొరేట్ సంస్థలు భవనాల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకుండా చేస్తూ వారిని ఈ ప్రాంతాల్లోకి ప్రవేశపెట్టే పథకంతోనే ఇది జరిగింది. ఇప్పటికే లాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వకాలను బినామీ పేర్లతో మైదాన ప్రాంత కాంట్రాక్టర్లు, బడా భూస్వాములు, కార్పొరేట్ సంస్థలు దోపిడీ చేయడానికి ప్రభుత్వం విధానాలు రూపొందించి అమలు చేస్తున్నది. అయితే వారి దోపిడీ దాహం తీర్చుకోవడానికి ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థలకు సేవ చేయడానికి ఆదివాసీలు అడ్డు నిలుస్తున్నారు కనుక వారి హక్కులనూ, అధికారాన్ని రద్దు చేయడానికి అది అనేక కుట్రలకు పాల్పడుతున్నది. అందులో భాగమే బోయవాల్మికి కులాన్ని ఆదివాసీ జాబితాలో చేర్చడం ద్వారా వారికి ఏజెన్సీ ప్రాంతాలలో హక్కులు కల్పించి వారిని బినామీలుగా ఉపయోగించుకొని అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టాలని చూస్తున్నది. అంతే తప్ప బోయవాల్మికి, బెంతోరియా కులాల పట్ల కూడా ఈ ప్రభుత్వాలకూ, పాలక పార్టీలకు ప్రేమతో చేస్తున్నది కాదు.ఆంధ్రప్రదేశ్లో బోయవాల్మికులను ఆదివాసీలుగా గుర్తించడానికి ఏ ప్రాతిపదికా లేదు. ఎందుకంటే వాళ్ళ జీవనం, సంస్కృతి, భాషలు ఏవీ కూడా ఆదివాసీలకు పోలినవి కావు. పైగా వాళ్ళెప్పుడూ అటవీ ప్రాంతాలలో జీవించినవాళ్ళు కూడా కాదు. బోయవాల్మికులు పేదరికానికి కారణం మైదానప్రాంత బడా భూస్వాములు, ప్రభుత్వ విధానాలే కారణం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టవచ్చు. కానీ అందుకు అవి పూనుకోవు. ఎందుకంటే వారిని ఉపయోగించుకోవడం మాత్రమే చేయాలనుకుంటున్నారు కనుక.

ఇప్పటికే విద్యా, ఉద్యోగ రంగాలలో అత్యంత వెనకబడి ఉన్న ఆదివాసీలకు రిజర్వేషన్ కనీస సహయకారిగా ఉపయోగపడటాన్ని కూడా అగ్రవర్ణాలకూ, దోపిడివర్గాలకు కంటగింపుగా ఉంది. పెరుగుతున్న

ఆదివాసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ కోటాను పెంచకుండా ఉన్న హక్కుల్నే హరించివేయాలని చూస్తున్నది. ముఖ్యంగా కార్పొరేట్ సంస్థలకు సేవ చేయడం కోసం ఆదివాసీల హక్కులను కాలరాచి వేయడానికి అది తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. బోయ వాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న ఆదివాసీ వ్యతిరేక నిర్ణయాన్ని నిరసిస్తూ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆదివాసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తున్నాయి. ఓట్లకోసం ఆదివాసీలను ఉపయోగించు కొని మోసపూరిత వాగ్దానాలు చేసిన వైఎస్ఆర్సీపీ, టీడీపీ, బీజేపీ తదితర పాలక పార్టీలు తమ వర్గస్వభావాన్ని చాటుకుంటూ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న వారందరికీ మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాం. ఆదివాసీలు చేస్తున్న న్యాయమైన ఈ పోరాటానికి అన్ని ప్రాంతాల, అన్నివర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, నిజమైన ప్రజాపక్ష పాతులు మద్దతును తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాలలో ఉద్యమించాలని కోరుతున్నాం. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో అధికార వైఎస్ఆర్సీపీనీ, ఈ నిర్ణయానికి మద్దతిస్తున్న ఇతర పార్టీ నాయకులను నిలదీయండి. ఈ ప్రాంతం నుండి బహిష్కరించండి. ఈ నెల 31న ఆదివాసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బందును విజయవంతం చేయాల్సిందిగా అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నామని ఆ లేఖలు మావోయిస్టులు పేర్కొన్నారు.

దారాలమ్మ అమ్మవారికి బంగారు మంగళసూత్రం వితరణ

విశాలాంధ్ర - సీలేరు : జికేవీధి మండలం దారకొండ శ్రీశ్రీ దారాలమ్మ అమ్మవారికి మంగళవారం దారకొండ గ్రామానికి చెందిన సింగిడి నారాయణరావు, దేవి దంపతులు పావుతులం బంగారు మంగళసూత్రాన్ని వితరణగా అందజేశారు. వాటిని ఆలయ అర్చకులు ప్రసాద్‌కు అందజేశారు. అమ్మవారి ఆలయంలో బంగారం, వెండి వస్తువులు ఇచ్చినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని ఆలయ ఈఒ సాంబశివరావు కోరారు.

ఏప్రిల్ 8,9,10 తేదిల్లో శ్రీశ్రీ భీమలింగేశ్వర స్వామి వారోత్సవాలు

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలోని తడిగిరి పంచాయితీ ఉక్కుర్బ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయం వార్సికోత్స వాలు ఏప్రిల్ 8,9,10 తేదిల్లో ఘనం గా నిర్వహించుటకు తడిగిరి పంచాయితీ పరిధిలోని ఉక్కురుబ ఇసుకగరువు, ఒంటిపుట్టు, రాకసిరాయి, పొదిలి, పత్రివే ఎట్ట తదితర గ్రామల పెద్దలు కలిసి మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు లకే చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ వార్సికోత్సవాలకు అరుకు, పాడేరు ఎమ్మెల్యేలతో పాటు వివిధ రంగాల ప్రభుఖులు, స్వామిజీ పీఠాధిపతులు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ప్రతీ ఏడాది ఆనవాయితీగా నిర్వహించే ఈ వార్సికోత్సవాలకు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపిటీసీ సభ్యుడు పరదాని భీమలింగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిట్రోయెన్ నుంచి కొత్త ఈ-సి3 ఆల్-ఎలక్ట్రిక్ కార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : సిట్రోయెన్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త సిట్రోయెన్ ఈ-సి3 ఆల్-ఎలక్ట్రిక్‌ను ప్రత్యేక పరిచయ ధరతో విడుదల చేసింది. ఈ పూర్తి బీఈవి బి-హెచ్ సి-క్యూబ్డ్ ఫ్యామిలీ వాహనాలకు చెందినది. తమిళనాడులోని తిరువళ్లూరులోని దాని తయారీ కేంద్రంలో తయారుచేయబడింది. కొత్త సిట్రోయెన్ ఈ-సి3 ఆల్-ఎలక్ట్రిక్ డెలివరీలు బి2బి , బి2సి విభాగానికి మార్చి నుండి దేశవ్యాప్తంగా లా మైసన్ సిట్రోయెన్ ఫిజిటల్ షోరూమ్‌ల ద్వారా అమ్మకాలు ప్రారంభమవుతాయి. విశాఖపట్నం షోరూమ్ జియో-బీపీ అందించిన డిసి ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాన్ని కలిగి ఉంటుంది, అన్ని ఈవీ వాహన యజమానులకు అందిస్తుంది. సిట్రోయెన్ ఇండియా బ్రాండ్ హెడ్ సౌరభ్ వత్స మాట్లాడుతూ, "తెలివైన, కంఫర్ట్ కూల్ ఉత్పత్తి ప్రతిపాదనలను ఆస్వాదించే యువ, ప్రగతిశీల కస్టమర్ల కోసం మేము కొత్త సిట్రోయెన్‌ఈ-సి3 ఆల్-ఎలక్ట్రిక్‌ని విడుదల చేసామని చెప్పారు.

దారాలమ్మ అమ్మవారి హుండి ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - సీలేరు : జికేవీధి మండలం దారకొండ శ్రీశ్రీదారాలమ్మ అమ్మవారి ఆలయంలో హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ భక్తులు కానుకల రూపంలో హుండిలో వేసిన వాటిని తమశాఖ జూనియర్ అసిస్టెంట్ తేజ, హెచ్‌డిపిటి ఈశ్వరరావు, సిపిఐ నాయకులు సుంకరి విష్ణుమూర్తి, గొర్లె గణేష్ సమక్షంలో లెక్కించామన్నారు. మూడు నెలలకు గాను రూ.2,87,300 ఆదాయం వచ్చిందని, ఈ మొత్తాన్ని అమ్మవారి బ్యాంక్ ఖాతాలో జమా చేస్తామని ఆయన పేర్కొన్నారు.

నడిమివలసలో 15 మంది గిరిజనులు అస్వస్థత

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని అరమ పంచాయతీ పరిధిలో ఉన్న నడిమి వలస గ్రామంలోని 15 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నడిమివలస గ్రామంలోని ఇటీవల ఓ శుభకార్యం జరిగినట్లు, మరుసటి రోజు ఆ యొక్క ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అస్వస్థతకు 15 మంది గిరిజనులు గురైనట్లు సమాచారం. అయితే విషయాన్ని తెలుసుకున్న స్థానిక వైద్య సిబ్బంది హుటాహుటిన నడిమివలస గ్రామంలో పరుగులు తీశారన్న సమాచారం. అయితే అస్వస్థత గురైన ఆ పదిహేను మంది గిరిజనుల్లో 60 ఏళ్ల వృద్ధురాలిని అరకు ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం. ఏదైనాప్పటికీ గిరిజనులకు వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్య ధోరణి అవలంబించడం జరుగుతుందని ఆ గ్రామ గిరిజనులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఆ గ్రామంలోని ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గిరిజన వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - చింతూరు : ప్రజా పంపిణీ వ్యవస్థ పై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి ఫిర్యాదులపై విచారించి కటిన చర్యలు తీసుకుంటామని చింతూరు ఐటిడిఎ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే స్పష్టం చేసారు. మంగళవారం చింతూరు ఐటిడిఎ సమావేశ మందిరంలో జిసిసి అధికారులు, ఎంఎల్‌ఎస్ ఇంచార్జులు, చౌక ధరల దుకాణాల డీలర్లు, సంచార వాహనాల ఆపరేటర్లుతో నిర్వహించిన సమావేశంలో పిఒ మాట్లాడుతూ, ఎం.ఎల్.ఎస్. ఇంచార్జులు ప్రతి నెలాఖరులోగా సరుకులు సిద్ధం చేసుకోవాలని, ఐదవ తేదీలోగా సంచార వాహనాలు ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు, పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్టు తన దృష్టికి వస్తే సహించేది లేదని పిఒ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్. శివ ప్రసాద్, జిల్లా మేనేజర్ జి.గణేష్ కుమార్, సహాయ పౌర సరఫరాల అధికారి శ్రీహరి, జిసిసి మేనేజర్ ఎం.ఎస్. రాజా రెడ్డి, చింతూరు తహసిల్దార్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోయ వాల్మీకి కులస్తులను ఎస్టి జాబితా నుండి తొలగించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : బోయ వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అడవి వెంకన్నగూడెం గ్రామంలోని గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సుందరయ్య పూనం సత్యనారాయణ సోయం కుంజా నాగి రెడ్డి చినబాబు సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపాన్ని అధిగమిద్దాం.. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుదాం

కిటుముల సర్పంచ్ రమణమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి.

విశాలాంధ్ర - చింతపల్లి : పౌష్టికాహార పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కిటుముల సర్పంచ్ గేమ్మెల రమణమ్మ అన్నారు. పౌష్టికాహార లోకాన్ని అధిగమిద్దాం, అవగాహనతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు సహకరిద్దామంటూ ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ పరిధిలోని బౌడ గ్రామంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు ఆ సెక్టార్ సూపర్వైజర్ కే విజయ కుమారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిలో భాగంగా ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో బౌడ గ్రామంలో సోమవారం నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె సెక్టారు పరిధిలోని అంగన్వాడీలు చిరుధాన్యాల (మిల్లెట్స్) తో తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను ఆ పంచాయతీ కార్యదర్శి శివతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తూ తల్లులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తాను భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు. మన్యంలో ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ చాలామంది ఆ పౌష్టిక ఆహారాన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోకపోవడం వలన పౌష్టికాహార బాధితులు మన్యంలో అధికంగా ఉంటున్నారన్నారు. ఈ దశలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలను కూడా కలిపి ఆహార పదార్థాలు తయారు చేసుకునే భుజించే పద్ధతిని అలవాటు చేసేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దీనివలన ముందుగా గర్భిణీలు, బాలింతలు పౌష్టిక లేమి లేకుండా ఉండే అవకాశం ఉందన్నారు. తద్వారా పుట్టే బిడ్డ మొదలు పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో తల్లుల పాత్ర కీలకమని ఆమె గుర్తు చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మ, వైకాపా నాయకుడు పోతురాజు, ఎం ఎల్ హెచ్ పి కే సౌజన్య, స్థానిక ఉపాధ్యాయుడు, ఎం రమణమూర్తి డిజిటల్ అసిస్టెంట్ వి జయశ్రీ, బౌడ అంగన్వాడీ కార్యకర్త కృష్ణవేణి, సెక్టార్ పరిధిలోని మిగిలిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, అధిక సంఖ్యలో తల్లులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తగిలి బాలుడుకి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - హుకుంపేట : విద్యుత్ తీగలు తగిలి బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనిని సంబంధిం చిన వివరాలు ఇలా ఉన్నాయి.మం డలంలో కోట్నాపల్లి పంచాయతీ మత్స్యపురం గ్రామానికి చెందిన సుమతి, బోజ్జన్న కుమా రుడు బురిడీ అజయ్ (11) మంగళవా రం పెదగరువు వంతెన సమీపంలో పొలం దిబ్బలో విద్యుత్ స్తంభం వాలిపోయి ఉంది. దాని కిందన కొందరు పిల్లలతో ఆడుకుంటుండగా విద్యుత్తు తీగ తగిలిందని తనతో పాటు ఆడుకుంటున్న కొందరు బాలురు తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈవిషయం తెలుసుకున్న బాలుడి కుటుంబ సభ్యులు సంఘట స్థలానికి చేరుకొని బాలుడికి చేతిపై తీవ్ర గాయాలు కావటంతో 108కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది సంఘన స్థలానికి చేరుకొని బాలుడిని పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మేరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు తరలిస్తున్నాట్లు వైద్య సిబ్బంది తెలిపారు. బాలుడు హుకుంపేటలో గవర్నమెంట్ హై స్కూల్ లో 6వ తరగతి చదువు తున్నాడని గత రెండు నెలల నుండి బడి వదిలి ఇంటిలోనే వచ్చి వచ్చి ఉన్నాడు అని బాలుడి తండ్రి బోజ్జన్న తెలిపారు. పెదగరువు వంతెన సమీపంలో విద్యుత్ తీగలు బాగా క్రిందకు వేలాడు తున్నాయని దీనిపై అధికారులు స్పందించి విద్యుత్ తీగలను పైకి ఎత్తాలని కోరుతున్నారు.

త్వరలో గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర - నక్కపల్లి : త్వరలో గ్రామ సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్లు సేవలు అందుబాటులోకి ఉంటా యని సబ్ రిజిస్ట్రార్ జిలాని బేగం తెలిపారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం గొడిచెర్ల, రాజయ్యపేట, జి.జగన్నాధపురం, సిహెచ్‌బి అగ్రహారం గ్రామ పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లుకు రిజిస్ట్రేషన్లుపై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, త్వరలో అయా గ్రామాలకు సంబందించి రిజిస్ట్రేషన్ సేవల అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా రిజిస్ట్రేషన్ల విధానం, చెక్ స్లిప్, స్టాంపు డ్యూటీ వంటి అంశాలపై కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లుకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

ఆ నాలుగు పథకం చెక్కు అందజేత

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ స్టీల్ ప్లాంట్ లోగల ట్రాఫిక్ డిపార్టుమెంట్ కు చెందిన పలమరశెట్టి సూరి అప్పారావు ఇటివలె అకాల మరణం చెందారు. స్టీల్‌ప్లాంట్ ఓబిసి అసొసియేషన్ ఆద్వర్యాన అప్పారావు భార్య మహాలక్ష్మి ఓబిసి అసొసియేషన్ తరవున ఆ నాలుగు పథకంలో బాగం 15000 రూపాయలు చెక్కును ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కోయిలాడశ్రీనివాసరావు లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అచ్యుత రావు జైవర్ధన్ శ్రీనివాస్ జనాదేవ్ పాల్గొన్నారు.

నిలిచిన సెల్ సంకేతాలు

విశాలాంధ్ర - అనంతగిరి : మండల కేంద్రంలోని ఉన్న బిఎస్ఎన్ఎల్ సెల్ సంకేతాలు మూడు రోజులుగా నిలిచిపోవడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు అనంతగిరిలో మొదటి నుంచి బిఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండడంతో అధిక సంఖ్యలో వినియోగదారులు దానిపైనే ఆధారపడి ఉన్నారు ఇటీవలే జియో వచ్చినప్పటికీ బిఎస్ఎన్ఎల్ మాత్రం కొనసాగిస్తుండగా మూడు రోజులుగా నిలిచిన సాంకేతాలతో అవస్థలు పడుతున్నారు ప్రతిదానికి ఓటీపీలు వంటి వాటికీ సాంకేతాలు ఉండటం అవసరం కావడంతో ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు సైతం అవస్థలు ఎదుర్కొంటున్నారు సెల్ సేవలను పునరుద్ధరించాలని స్థానికులు ఉద్యోగులు కోరుతున్నారు.

31న జరిగే మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఈ నెల 31 జరిగే మన్యం బంద్ ను జయప్రదం చేయాలని జేఏసీ ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం రేకపల్లిలో జరిగిన సమావేశంలో హాజరైన ఆదివాసి నాయకులు ఆదివాసులకి నష్టం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులాలు బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చదాన్ని వ్యతిరేకిస్తూ 31న జరిగే బంద్ ని ఆదివాసి ప్రజానీకమంతా కదిలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ప్రతి గ్రామం నుంచి ఇంటికో మనిషి కదిలివచ్చి 31న జరిగే బందులో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసినటువంటి తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆదివాసి నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఆదివాసి ప్రజలందరినీ ఐక్యం చేసి తిరుగుబాటు చేస్తామనేసి హెచ్చరించారు ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం కొరకు తీర్మానం చేశారని వారు తెలిపారు ఈ కులాల వారికి ఎటువంటి గిరిజన సాంప్రదాయాలు ఆచారాలు లేకున్నా గాని ఎస్టీ జాబితాలో చేర్చడం దుర్మార్గమని వారు తెలిపారు ఈ రాష్ట్రంలో గెలిచినటువంటి ఆదివాసి ఎమ్మెల్యేలు అందరు కూడా వారి పదవులకి రాజీనామా చేసి ఆదివాసి సంఘాలు చేస్తున్నటువంటి పోరాటంలో కలిసి రావాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎమ్మెల్యేలని ఆదివాసి గ్రామాల్లో తిరగనివ్వమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పాయం లక్ష్మణరావు వేటకాని మల్లయ్య పోడియం రాజు పూణెం ప్రదీప్ కుమార్ చి క్కాల రామారావు గొంది చంద్రయ్య పండ వెంకన్న బాబు సారా పాండు భేతి రాజు కల్ల సత్యనారాయణ పండ వెంకటేష్ పండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం చావడి కోట పంచాయితీ బొడ్లంక గ్రామంలో అంగన్ వాడి అయన నీయమకం కొరకు ఐసీఐడీస్ ప్రాజెక్ట్ సిడిపిఒ. గత కొన్ని రోజుల క్రితం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయా నియామకానికి సంబంధించి గ్రామంలో ఎటువంటి సమాచారం గాని దండోరా వేయించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారని సర్పంచ్ సాధల ప్రేమ్ కుమార్ రెడ్డి అధికారుల నిర్లక్ష్య వైఖరి పై మండిపడ్డారు. గ్రామంలో అనేకమంది చదువుకున్న వాళ్ళు ఉంటే వారిలో ఒక్కరికి మాత్రమే సమాచారం ఇచ్చి ఒక్కరికి మాత్రమే అప్లికేషన్ స్వీకరించడంపై ఆయన మండిపడ్డారు. అధికారులు ఇప్పటికైనా గుర్తించి నోటిఫికేషన్ గడువును పెంచి మిగతా వారికి కూడా అవకాశం కల్పించాలని ఆయన అధికారులకు డిమాండ్ చేశారు. లేనియెడల దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కనీసం సర్పంచ్ గా ఉన్న నాకు తెలియపరచడం లేదని ఆయన ఆవేదన చెందారు. అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన వారిని నియమించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.

ఘనంగా ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర - ఎటపాక : ఓలం సంస్థ,ఆధ్వర్యంలో మంగళవారం ఎట పాక మండలం చోడవరం లో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభించారు. పెర్టిసిడ్ కంపిని బి.డిప్యూటీ మేనేజర్, అనిల్,కుమార్, పవన్ లు ప్రారంభించారు. స్థానికుడు మాచినేని రాజేష్ సూచనలు మేరకు చోడవరం లో గ్రామస్తులకు తాగునీటి సమస్య తొలగించేందుకు సంస్థ వారికి తెలపడంతో సుమారు ,6లక్షలు రూపాయలు వ్యయంతో ఓలం సంస్థ ఆధ్వర్యంలో ఆర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. ఆర్ ప్లాంట్ ఏర్పాటు చేపట్టినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కేవలం సేవా దక్పథం కోసమే సంస్థ వారు చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమం లో కుమార్,ఏజెన్సీ ఏరియా నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అడ్డాగా తయారైన ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చేశారు అని, దేశములో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే తేలుతున్నాయి అని ఆఖరికి పుణ్య క్షేత్రాలు గంజాయికి అడ్డాలుగా మారిపోయాయి అని, ఇలాగే వదిలేస్తే ఆదాయం కోసం గంజాయినీ రాష్ట్ర పంటగా చేసేలా ఈ ప్రభుత్వం తయారైంది అని ఈ రోజు పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యములో పెద గంట్యాడ లో నిర్వహించిన నిరసన కార్యక్రమములో ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నామాల పెంటయ్య శ్రీముసురి శ్రీనివాస రావు అండి బోయిన రాము నాయుడు టేకేటి అప్పారావు,టేకేటి పెంటయ్య మొల్లి రమణ బాబు మొల్లి అప్పల నాయుడు మొల్లి అక్తర్ ఏళ్లంకి రమణ సూరిబాబు ముద్దుర్థి రాము, పులి శ్రీరామ రెడ్డి,అప్పారావు,పెరుమాళ్, రెడ్డి రాజు రమణ సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విలాస్కన్‌పాలెంలో పూడికతీత పనులు

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని విలాస్కన్ పాలెం పంచాయతీలో పెద్ద కాలువ చాలా కాలం నుండి పూడికి తీత సరిగా తీయకపోవడం వల్ల పేరుకుపోయిన పూడికను స్థానిక ఎంపీపీ కే రాంబాబు సుమారు మూడు లక్షల ఎంపీపీ నిధులతో పెద్ద కాలువ పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ కాలువ పూడికతీత వల్ల 300కు పైగా ఎకరాల సాగు భూమికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటి సౌకర్యం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.